www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 22-4- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## అమెరికాలో హుజూరాబాద్ విద్యార్థి మృతి



**హుజూరాబాద్ :** అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో హుజూరాబాద్‌కు చెందిన ముక్క నివేష్ (20) మృతి చెందాడు. మృతుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణ మూర్తి మనువడు. డాక్టర్ నవీన్, స్వాతిల కుమారుడు. ముక్క నివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చేయడానికి అరిజోనా రాష్ట్రంలోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీలో జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చేస్తున్నాడు. ఈరోజు కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా.. వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్‌తో పాటుగా తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్, స్వాతిలు తెలిపారు. నివేశ్ మృతితో అతని కుటుంబాన్ని విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

## యువ దంపతులు మృతి

- ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన కారు
- ముకుందాపురం పెట్రోల్ బంకు వద్ద ఘటన
- అతివేగం, నిద్రమత్తే ప్రమాదానికి కారణమని అనుమానం...!





**మునగాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని ముకుందా పురం పెట్రోల్ బంకు సమీపంలో సోమ వారం ఉదయం ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన సంఘటనలో యువ దంపతులు మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళ్తే.... హైదరాబాదు నుంచి విజయవాడ కు(టీఎస్ 04 ఎఫ్.ఏ 6894) షిఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణిస్తున్న యువ దంపతులు నవీన్ రాజ్(29) భార్గవి(27) మునగాల మండలం ముకుందాపురం పెట్రోల్ బంకు సమీపంలో వేగంగా ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీ కొట్టారు. కారు అతివేగం లో ఉండటం వల్ల కారు కంటైనర్ కింది భాగంలోకి ➤ మిగతా 2వ పేజిలో..

### కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై

# గోబెల్స్ ప్రచారం

- రాజ్యాంగం మారుస్తారని ఖర్గే అనడమేంటి?
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శలు



హైదరాబాద్: మోడీ మూడోసారి ప్రధాని అయితే రాజ్యాంగం మారుస్తారని ఖర్గే అంటున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు దీన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్. ఇవాళ ఆయన రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఏఏపై కూడా ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకోవాలని చూస్తున్నార న్నారు. ముస్లిం, పాకిస్థాన్ వంటి దేశాల్లో హిందువులను చిత్ర హింసలకు గురిచేస్తున్నారని, వారిని ఆదుకునేందుకే సీఏఏ అని ఆయన వ్యాఖ్యానించారు. కానీ దీనిపై చిదంబరం తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పాకిస్థాన్ ఒక మతపరమైన రాజ్యంగా కొనసాగుతోందని, ముస్లిం దేశాల్లోలేని భద్రత భారత దేశంలో మైనార్టీ వర్గాలకు ఉందన్నారు. సీఏఏ ముస్లింలకు వ్యతిరేకం కాదని, దీనివల్ల ఎవరికీ నష్టం లేదని ఆయన వ్యాఖ్యానించారు ఎంపీ లక్ష్మణ్. అంతేకాకుండా.'ఎన్నికల్లో ఓట్ల కోసం ముస్లింలను రెచ్చగొట్టి, అబద్ధాలు చెప్పి ఓట్లు దండుకోవాలని ➤ మిగతా 2వ పేజిలో..

# బీజేపీకి ఓటు ఎందుకువేయాలి?

- ధరలు పెంచి, ఉద్యోగాలు ఇవ్వనందుకా?
- మాజీ పీసీసీ అధ్యక్షుడు వీహెచ్ విమర్శలు



➤ మిగతా 2వ పేజిలో..

## రేవంత్ రెడ్డికి పాలన అనుభవం శూన్యం

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**హైదరాబాద్ :** బీజేపీతోనే కాంగ్రెస్ ప్రభుత్వా నికి ముప్పు అని కేసీఆర్ అన్నారని, గతంలో తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి బీజేపీ చేసిన యత్నాలను కేసీఆర్ ఉదాహరించార న్నారు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య.ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. ఓ సీని యర్ కాంగ్రెస్ నేత 20 ఎమ్మెల్యేలను తీసు కొస్తా అంటే వారించా అని కేసీఆర్ ఆ రోజు చెప్పారన్నారు. రేవంత్ మాత్రం ప్రతీ సభ లో కేసీఆర్ తన ప్రభుత్వానికి కూలుస్తారన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని, 2వ పేజిలో..

# రాముడు దేవుడు... ఆయనను లీడర్‌గా చేయవద్దు

- బీజేపీ కేడర్‌లో ఉత్సాహం కోసం అరెస్ట్ చేశారన్న జగ్గారెడ్డి
- ఇప్పుడు బీజేపీ కేడర్‌లో ఉత్సాహం వచ్చిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్‌కు మాత్రం సానుభూతి రాలేదన్న కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



**హైదరాబాద్:** నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే శ్రీరాముడు పాలన మొదలైంది.. అదే పునాది అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నెహ్రూ పాలన తప్పు పట్టె వాళ్ళు .. నెహ్రూ ఉన్నప్పుడే మోడీ పుట్టి ఉంటే బాగుండేది.. మా తప్పు కాదు అది అని, శ్రీరాముడు కూడా దేశానికి మొదటి ప్రధాని నెహ్రూ కావాలి అని ఆయన్నే పుట్టించారన్నారు. ..గాంధీ.. నెహ్రూల చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి.. సీఎం ని కలిసి చెప్తా అని ఆయన వ్యాఖ్యానించారు. రామాయణం.. మహాభా రతం చరిత్ర ఎలాగా ఉందో..

➤ మిగతా 2వ పేజిలో..

# బీజేపీకి ఓటు ఎందుకువేయాలి?

హైదరాబాద్ : కాంగ్రెస్ సంపదను, మహిళల పుస్తెలు.. ముస్లిం లకు పంచుతామనీ అంటున్నారని మాజీ పీసీసీ అధ్యక్షుడు వీ హెచ్ అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగంలో అందరూ సమాన హక్కులు ఉంటాయని మర్చిపోయారని, ముస్లిం ఓట్లు బీజేపీ పడవని ఇలా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతున్నారన్నారు. పదేళ్లలో బీజేపీ ఏం చేశావో చెప్పు అని, ధరలు పెంచినందుకు.. ఉద్యోగాలను ఇవ్వనందుకు బీజేపీ కి ఓటు వేయాలా..? అని ఆయన ప్రశ్నించారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారని, ప్రధాని మోడీ ఎప్పుడైనా పేదల గురించి మాట్లాడావా అని ఆయన వీహెచ్ ఫైర్ అయ్యారు. రాముడి గుడితో సెంటిమెంట్ ఓట్లు తీసుకోవాలని బీజేపీ చూస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు వీహెచ్. అంతేకాకుండా..' రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తాం. కుల గణన గురించి ప్రధాని ఎప్పుడైనా మాట్లాడారా .. దేశంలో రాహుల్ గాంధీ కుల గణన %జుఇ‌‌‌‌‌‌‌--=వం% తీస్తాం అంటున్నారు. పదేళ్లలో ఎన్ని కోట్ల ఉద్యోగాలు.. రైతులకు గిట్టుబాటు ధర ఎది ఇవ్వలేదు. మోడీ అభివృద్ధి చేయలేదు.. కాబట్టి అయోధ్య రామ మందిరం చూపిస్తున్నారు.

నరేంద్ర మోడీ స్థాయికి తగ్గ.. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నావు. సోనియా గాంధీ ఆరోగ్య కారణాలతో రాజ్యసభకు వెళ్ళారు.. మన్మోహన్ సింగ్ మీద కూడా దిగజారుడు మాటలు నరేంద్ర మోడీ మాట్లాడుతున్నాడు. మణిపూర్ లో మారణహోమం జరుగుతుంటే.. వెళ్ళలేదు. తెలంగాణలో బీజేపీ తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.' అని వీహెచ్ వ్యాఖ్యానించారు.

# రాముడు దేవుడు... ఆయనను లీడర్‌గా చేయవద్దు



స్వతంత్ర ము తర్వాత గాంధీ కుటుంబం ది అలాంటి చరిత్ర అని, . గాంధీ నెహ్రూలు రక్తపాతం లేకుండా శాంతి మార్గమే మంచి మార్గం అని నమ్మినవారని, నెహ్రూ 16 ఏండ్లు జైలు జీవితం గడిపారని, స్వాతంత్రం వచ్చిన తరువాత ఏకగ్రీవంగా నెహ్రూ మొదటి ప్రధానిని చేశారు ప్రజలు అని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల వ్యవస్థ తెచ్చిందే నెహ్రూ..బీజేపీ నేతలు కాదంటారా..? ఈ చరిత్ర ని కాదనే శక్తి బీజేపీ నేతలకు ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోడీ..అమిత్ షా అప్పుడు పుట్టనే లేదని, కిషన్ రెడ్డి.. బండి సంజయ్ నిన్న..మొన్న పుట్టినోళ్లే..! అని ఆయన విమర్శించారు.అంతేకాకుండా..'దేశంలో ఆకలి చావులు ఉండొద్దని.. ప్రాజెక్టులు కట్టిన చరిత్ర నెహ్రూ ది. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు లు కట్టింది నెహ్రూ నే. కేసీఆర్.. కేటీఆర్..హరీష్ మాట్లాడతరు.. కాంగ్రెస్ ఎం చేసింది అని ఇవన్నీ వాళ్లకు కనపడదు. శ్రీరాముడి చరిత్ర చదువుతున్నారు కానీ గాంధీ.. నెహ్రూల చరిత్ర అక్కరలేదా..? . నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు శ్రీరాముడు పాలన మొదలైంది.. అదే పునాది. నెహ్రూ పునాదుల నుండే.. చంద్రబాబు.. కేసీఆర్. రేవంత్ పాలన. త్యాగాలు చేయడం రాహుల్ గాంధీ కుటుంబం బ్లడ్ లోనే ఉంది. విద్య, పారిశ్రామిక రంగం తెచ్చిందే నెహ్రూ. తెచ్చింది నెహ్రూ..పంచవర్ష ప్రణాళికలు., విదేశీ వ్యవహారాలు మొదలు పెట్టింది కూడా ఆయనే.. బీజేపీ వచ్చి మొదలుపెట్టిందా..? 200 దేశాలకు ఆహారం సరఫరా తెచ్చే పరిస్థితికి దేశాన్ని తీసుకెళ్లారు. దేశంలో ఉక్కు కర్మాగారం.. %అఒజూశ్రీ.. ఉ‌జూ౨% తో వెలుగులు.. 60 లక్షల కిలో మీటర్లు రోడ్లు వేసింది నెహ్రూ నే కదా. జీరో బల్బులతో కరెంటు గ్రామాలకు ఇచ్చింది నెహ్రూ. నేను లేవనెత్తిన అంశాలపై చర్చకు వచ్చే దమ్ము ఉందా..?. గుండు సూది నుండి మొదలుకుని.. శాటిలైట్ వరకు తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ ది. మా చరిత్ర చెప్పకండి..కానీ అబద్దపు ప్రచారం మాత్రం చేయకండి. శ్రీరాముడు అందరి దేవుడు.. అన్ని మతాల..కులాలు ఉన్నాయి ఆయన హయాంలో. కులం..మతం కు అతీతంగా పాలన చేశారు రాముడు. నెహ్రూ పాలన తప్పు పట్టిన వాళ్ళు .. నెహ్రూ ఉన్నప్పుడే మోడీ పుట్టి ఉంటే బాగుండేది.. మా తప్పు కాదు కదా.. శ్రీరాముడు కూడా దేశానికి మొదటి ప్రధాని నెహ్రూ కావాలి అని ఆయన్నే పుట్టించారు. గాంధీ..నెహ్రూ ల చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి.. సీఎం ని కలిసి చెప్తా' అని ఆయన అన్నారు.

## రామాలయంను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి



**మునగాల,ఏప్రిల్21 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఇటీవలనే నూతనంగా నిర్మించి, శ్రీ సీతారామ చంద్రస్వామి హనుమాన్, జీవధ్వజ శిఖర గణపతి సుబ్రహ్మణ్యస్వామి, ధ్వారపాలక మొదలగు విగ్రహాల ప్రతిష్ట గావించబడిన రామాలయమును కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదివారం సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయ గుడి చైర్మన్ జూకూరి అంజయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునగాల, మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కీసర సంతోష్ రెడ్డి, మునగాల ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కలకోవ గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాతవీరబాబు,ఎంపీటీసీ గన్న భవాని నరసింహారావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ కోడలు క్ష మీత ఇంటింటి ప్రచారం



**అల్వాల్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్)** బిజెపి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా తన కోడలు క్షమిత టెంపుల్ అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్ లో గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వుకు వేసి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చూడాలని దేశాభివృద్ధి ఆయనతోనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ మోసపూరిత సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. ఒక్క అవకాశం ఈటల రాజేందర్ కు ఇవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వీణ గౌడ్, కృష్ణారెడ్డి ,సంతోష్ గౌడ్, పరాంకుశం మాధవ్, శేఖర్, అనిల్ యాదవ్, లక్ష్మణ్, గణేష్, యశ్వంత్, రామ్మోహన్, సర్వేశ్వర రావు, అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం

పూర్తిగా చొచ్చుకొని పోయింది. కారులో ప్రయాణిస్తున్న నవీన్ రాజ్, భార్గవిలు ప్రమాద సంఘటన స్థలంలోనే మృతి చెందారు. స్థానికులు హుటాహుటిన మునగాల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టం మీద క్రెం సహాయంతో కారుని బయటకు తీసి, మృతులను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో నవీన్ రాజ్ ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవారం గ్రామానికి చెందినవాడు, అతని భార్య భార్గవి ఎన్టీఆర్ కృష్ణాజిల్లా విస్సన్నపేట మండల కేంద్రానికి చెందినది. నవీన్ రాజ్ వృత్తి రీత్యా లెక్చరర్, భార్గవి సాఫ్ట్వేర్ ఇంజనీర్. భార్యాభర్తలు ఇరువురు వృత్తిరీత్యా విజయవాడలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. గత శనివారం తన భార్య భార్గవి పుట్టినరోజు ఉండటంతో పుట్టినరోజు వేడుకలను తన తల్లిదండ్రులు నివాసముంటున్న హైదరాబాదులో జరుపుకునేందుకు వెళ్లారు. శనివారం భార్గవి పుట్టినరోజు వేడుకలను నవీన్ రాజ్ తన తల్లిదండ్రుల మధ్య నిర్వహించుకొని తిరిగి సోమవారం విజయవాడకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమీపంలోని పెట్రోల్ బంకులో సిసి పుటేజ్ ని పరిశీలించిన తర్వాత అతివేగం, అజాగ్రత్త, నిద్రమత్తు ప్రమాదానికి కారణమై ఉండొచ్చుని భావిస్తున్నారు. నవీన్ రాజ్ కు భార్గవి కి గత సంవత్సరమే వివాహమైనట్లు సమాచారం. ముకుందాపురం పెట్రోల్ బంక్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మునగాల ఎస్.ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై గోబెల్స్ ప్రచారం

కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు. చిదంబరం నరనరాన హిందువులపై వ్యతిరేక భావన ఉంది. సీఏఏను ఎవ్వరూ రద్దు చేయలేరు. దీనిపై చిదంబరం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కాంగ్రెస్ తీరు. వాళ్ళు కూడా రాజ్యాంగంపై మాట్లాడుతున్నారు. ప్రధానిని అవమానించిన పార్టీ కాంగ్రెస్. నెహ్రూ కుటుంబం తప్ప ఎవరూ పాలించొద్దనే భావనలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ వందసార్లు రాజ్యాంగాన్ని సవరించింది. ఇందిరా గాంధీ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించారు. ఒక్క కుటుంబం చేతిలో కాంగ్రెస్ బందీ అయిపోయింది. ఇండియా కూటమి రాహుల్ గాంధీ తమ ప్రధాని అభ్యర్థి అని చెప్పలేక పోతున్నాయి. ఇండియా కూటమిలోని మమతా బెనర్జీ కాంగ్రెస్ కు 40సీట్లు రావని చెప్పింది. రాహుల్ ప్రధాని అయ్యేది లేదు.. ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు. బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయింది.. భవిష్యత్ లో కాంగ్రెస్ పని కూడా అంతే. 40 సీట్లు కూడా రాని కాంగ్రెస్ కు రావు.. వాళ్ళు రాజ్యాంగంపై మాట్లాడుతున్నారు. ఎన్ని వేధింపులకి గురిచేసినా.. గెలుపు బీజేపీదే' అని ఆయన వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డికి పాలన అనుభవం శూన్యం



ప్రభుత్వం రాగానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సిగ్గు లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. జానారెడ్డి , జైపాల్ రెడ్డి లు అనుభవజ్ఞులు .వారి గురించి కూడా చులకన చేసి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కి పాలన అనుభవం శూన్యమని, లాగులో తొండలు అని ఎదో భాష మాట్లాడుతున్నారన్నారు పొన్నాల లక్ష్మయ్య. పాలన చేయమంటే పనికి రాని మాటలు చెబుతున్నాడని, దేవుండ్ల మీద ప్రమాణం చేయడం కాదు ,గతం లో చెప్పిన డెడ్ లైన్ల పై నిలబడ్డాడా అని ఆయన ప్రశ్నించారు. పంట నష్టం మీద ఎపుడైనా ఈ సీఎం స్పందించారా అని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం నిజాలు దాస్తోందని, ఆయన గురించి మాట్లాడడమే నాకు సిగ్గు అనిపిస్తుందన్నారు పొన్నాల లక్ష్మయ్య.

# కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం

**– సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** సింగరేణి సంస్థ పనిచేస్తున్న కార్మిక సమస్యలపై పోరాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కే.రాజ కుమార్ తెలిపారు. గోలేటి ఏరియాలోని ఆఫీసర్స్ క్లబ్ నందు గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి అధ్యక్షతన జరిగిన ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడడం జరిగింది. నూతన బొగ్గు గనుల కొరకు యాజమాన్యంతో చర్చిస్తున్నట్లు తెలిపారు గతంలో సింగరేణికే నేరుగా బొగ్గు గనులను కేటాయించారని, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తామని ప్రకటించడం బాధాకరమైన విషయమని తెలిపారు. వేలం బిడ్ లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంగా కార్మికుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు . గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం సాధించిన సందర్భంగా




ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా ఇవ్వవలసిన పదోన్నతులను ఎంపీ ఎన్నికల కోడ్ ఉందంటూ నిలిపివేయడం సరికాదన్నారు. సింగరేణి కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపన్నుని కంపెనీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారావు , రిటైర్డ్ సింగరేణి డీజీఎం పర్సనల్ శ్యామ్ సుందర్ రెడ్డి, గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి , గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు బి.జగ్గయ్య, చంద్రశేఖర్, జూపాక రాజేష్, శివరావు, ఆనంద్ ,రాజయ్య , కిరణ్ బాబు,పిట్ కార్యదర్శిలు ఎంబటి రామయ్య, కోడం అశోక్ రమేష్, యుగంధర్ నాయకులు సురేష్ కోరి, ఎల్తూరి శ్రీనివాస్, రాజయ్య, అంజయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ...



**చొప్పదండి (నినాదం న్యూస్)** రాష్ట్ర బిసి మరియు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పెళ్ళిరోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న చందుకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, నాయకులు మునిగాల చందు, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, చిలుక లింగయ్య, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, తిరుపతి, ఉదారం వేణు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పైనే ప్రజలందరి విశ్వాసము

## మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

**అల్వాల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోడీపై నే విశ్వాసం ఉందని మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం 135 డివిజన్ వెంకటాపురంలో లోని సామాజిక సంఘ సేవ నాయకులను కలిసిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈట ెల రాజేందర్ వెంకటాపురం లో నివసించే తాటికొండ పట్టాభి నీ ఆయన అన్నగారైన తాటికొండ కమలయ్య అల్పాహార విందుకు ఆహ్వానించి పలు సమ స్యలపై చర్చించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ ఉంటేనే దేశ అభివృద్ధి బాటలో నడుస్తుందని ఆయన సహకారంతోనే మల్కా జిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రతిష్టమైన సర్కారు కేంద్రంలో ఉంటుందని ఆయన తెలియపరిచారు. 144 కోట్ల భారతీ యుల ఆశయాలను నెరవేర్చడంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ముచ్చటగా మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడే విధంగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన



తెలియపరిచారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్తలు మల్లికార్జున గౌడ్, నిమ్మ కృష్ణారెడ్డి, శేఖర్, కె,రవి, కిరణ్, లక్ష్మణ్, మాణిక్య రెడ్డి ,మురళి మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుజాత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్త్ అల్వాల్ సిటీ ఆవిర్భావం

## - సమస్యల పరిష్కార దేంగా ముందుకు

## - నార్త్ అల్వాల్ సొసైటీ అసోసియేషన్




**అల్వాల్, ఏప్రిల్22 (నినాదం న్యూస్)** అల్వాల్ లో ఉత్తరాన ఉన్న 20 కాలనీలు, సమూహంగా ఏర్పడి నార్త్ అల్వాల్ సిటీ అని పేరు పెట్టుకోవడం జరిగింది. కాలనీల అసోసియేషన్ల ప్రతినిధి బృందం తమ సమస్యలను లోకల్ మేనిఫెస్టో రూపంలో ఆవిష్కరించారు. ఆదివారం, బతుకమ్మ పార్క్ హెచ్ఎంటి కాలనీలో మీడియాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ లోకల్ మేనిఫెస్టోలో నార్త్ అల్వాల్ సిటీకి సంబంధించిన ముఖ్యమైన 13 సమస్యలను పొందుపరిచారు. దీనిలో ముఖ్యంగా జిహెచ్ఎంసి కి సంబంధించిన సమస్యలు 8 ఉన్నాయి, ప్రధానంగా డ్రైనేజీ సమస్య స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తుంది. అధ్వాన్నంగా ఉన్న హై టెన్షన్ రోడ్డు, కుక్కల బెడద, ఇతర ప్రధాన రహదారులను సమస్యను గుర్తించారు. లోక్ సభ ఎన్నికలలో ప్రచార నిమిత్తం వచ్చే ఆయా రాజకీయ నాయకులకు ఈ లోకల్ మేనిఫెస్టోను ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీనిలో ఉన్న సమస్యలను 12 నెలల లోగా తీర్చాల్సిందిగా డిమాండ్ చేశారు. అలాగే నిరంతరమైన సమస్య అయిన కుక్కల బెడద కూడా తగ్గించాలని వెటర్నరీ అధికారులను కోరారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం నూతన కార్యవర్గం

**అల్వాల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జాతీయ మానవ హక్కుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు. సంగం న్యూఢిల్లీ అధ్యక్షుడు ఎం యు దువ్వ ఇట్టి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడుగా డాక్టర్ ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా వి నితీష్ రాజ్, సంయుక్త కార్యదర్శులుగా గజానంద్, రాజ్ కుమార్ రెడ్డి, కార్య నిర్వాహ కార్యదర్శిగా రాహుల్, ప్రెస్ కార్యదర్శిగా నరేందర్ సింగ్, సంగం, ఇతర విభాగాల ప్రతినిధులుగా దుర్గాప్రసాద్, నిహారిక, అభిలాష రెడ్డి, హరీష్, శ్రీకృష్ణ, శరన్, ఏఎస్ రావు, నర్సింగ్ రాజ్ ,కరుణాకర్, నియమితులయ్యారని ప్రత్తిక ప్రకటనలు తెలిపారు



# ముల్కనూర్‌లో మేడే పోస్టర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కార్మికుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరముందని ఎఐటియుసి నాయకులు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామ పంచాయితీ వద్ద ఎఐటియుసి మేడే పిలుపు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో కార్మికులు పోరాడి సాధియకున్న 44చట్టాలలో 29చట్టాలు రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చదన్నారు. కేంద్రం ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు కోడ్లు తెచ్చిందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలకు నిర్ణయాలు వదిలేసి కార్మకుల శ్రమదోపిడి చేస్తూ పనికి తగిన వేతనం ఇవ్వకుండా పెత్తందాలి వర్గాలు సొమ్ముచేసుకుంటున్నాయని అందోళన వ్యక్తంచేసారు. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ జేయాలని న్యాయమైన పింఛన్ అందించాలని డిమాండ్ చేసాడు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఒక్క తాటిపై వచ్చి ఎర్రజెండా నిడన హక్కుల సాధనకు ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలన్నారు. ప్రతి కాల్మికుడు మేడే వేడుకలలో పాల్గొనాలని, మండల కేంద్రాలలో ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా



ఎఐటియుసి ప్రధాన కార్యదర్శ జక్కు రాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంటే రమేష్ జిల్లా సమితి సభ్యులు శనిగరపు రాజ్కుమార్, ఉపాధ్యక్షులు సకీర్త ఓదేలు, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు చిట్యాల్ రాజయ్య, సభ్యులు సారయ్య, మాడుగుల బాబు, గుడికందుల వెంకట్, బాబు, రాజేష్, వేముగంటి రాజేష్, మాడుగుల రాధ మాట రుద్రయ్య, బోయిని సంపత్, మూల రంజీత్, మాడుగుల రాజెందర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అమ్మితే కఠిన చర్యలు

**మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** హనుమాన్ జయంతి సందర్భంగా ఆమనగల్లు బ్లాక్ మండలాల్లో మద్యం దుకా ణాలు మూసి ఉంచాలని ఆమనగల్ సర్కిల్ ఎక్సై జ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆమనగల్లు బ్లాక్ మండలాలైన ఆమన గల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండ లాల్లో ఈనెల 23న మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా అధికారుల ఆదేశానుసా రం ఉదయం 6 నుంచి 24న ఉదయం 6 గంటల వరకు వైన్సులు, బార్లు మూసి ఉంచాలని ఆదే శించారు. నిబంధనలు పాటించని దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పరిశీలించిన డిఆర్‌డివో రవీందర్ రాథోడ్

**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సోమవారం రోజున డిఆర్డివో రవీందర్ రాథోడ్ పరిశీలించారు.ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ దినసరి కూలి పని ప్రదేశంలో ఇబ్బందుల గురించి వివరణ అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సంభవిస్తున్న తరుణంలో కూలీలకు ఇబ్బందులు కలకుండా ముందస్తుగా కవర్ టెంట్లతో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉంచాలని ఎండ తీవ్రతకు కూలీలు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ కూలీలు ఉదయం 6 గంటల నుండి 11:00 గంటల వరకు పనులు చేపట్టాలని కూలీలకు సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో మంజూరైనా పనులను ప్రారంభించి విద్యార్థులకు కావలసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఐకేపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారాలను అందించాలని సంబంధిత అధికారులకు ఇబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిడిలు అమృత్ కుమార్,సత్యనారాయణ, డి పిఎం రవి,ఎంపీడివో లలిత, ఎపివో దయమని,ఎపిఎం దొమ్మటి పద్మ,ఈ సి హార్టికల్చర్ సూపర్వైజర్ మధుకర్, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య,సిసి తిరుపతి,పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర మట్టి బండలు తీసిన భూములు బీఆర్ఎస్ నాయకులవే

## ఓబీసీ మండల అధ్యక్షులు కుమారస్వామి...

**మంథని ఏప్రిల్ 22( నినాదం న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎర్ర మట్టి, బండలు అక్రమంగా తరలిస్తున్నారని ఇక్కడి వనరులు దోచుకుంటున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్టమధు అనుచరుడు పూదరి సత్యనారాయణ ఆదివారం ఓ మైక్ పట్టుకొని నీతి సూక్తులు చెబుతున్నాడని ఓబిసి మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ జడ్పి చైర్మన్ దగ్గర పని చేసిన అతనికి కనీసం ఆ భూమి ఎవ్వరిది అనే ఇంగిత జ్ఞాన%శీ% కూడా లేకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఖమ్మంపల్లిలోని గుట్టలు, బండలు, ఎర్ర మట్టి తీస్తున్న భూములు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ గ్రామ శాఖ అధ్యక్షురాలు తో పాటు బీఆర్ఎస్ నాయకులవే అని దీనికి కాంగ్రెస్ పార్టీ కి ఏ%శీ% సంబంధం అని ఆగ్రహం వ్యక్త%శీ% చేశారు. మీ పార్టీ కి చెందిన నాయకులు మట్టి, బండలు అమ్ముకుంటే దొంగే దొంగ అన్నట్టుగా అధికార పార్టీ మంత్రి శ్రీధర్ బాబు ను బధునం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఇసుక క్వారీలకు పర్మిషన్ లు ఇచ్చారని ఆనాడే ఈ భూముల్లో ఎర్ర మట్టిని తీసుకు వెళ్లారని మీ తప్పులను కప్పి పుచ్చుకోవడ%శీ% కోసం ఎదుటి వారిని నిందించడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వం లో జడ్పి చైర్మన్ నువ్వు చేసిన అరాచకాలను కప్పి పుచ్చుకోవడ%శీ% కోసం ఓ యూట్యూబ్ ఛానెల్ మైక్ పట్టుకొని జనాల్లోకి వస్తున్నావని నువ్వు నీ నాయకుడు చేసిన అన్యాయాలు ఇంకా ప్రజలు మరచిపోలేదని అన్నారు. జర్నలిజం ముసుగులో తప్పుడు ప్రచారాలు చేసే నీ వల్ల అసలైన జర్నలిస్ట్ లకు మచ్చ తెచ్చే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా మా నాయకుడు శ్రీధర్ బాబు పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపైన అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, నాయకులు శంకర్, రాజేశం, శ్రీకాంత్, రమేష్, జగన్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

**భీమదేవరపల్లి ఏప్రిల్22 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముల్కనూర్,కొత్తపల్లి,వంగర,రంగయ్యపల్లి గ్రామాలలోని పాఠశాలలో నూతనంగా మంజూరైన పనులను సోమవారం భీమదేవరపల్లి ఎంపీడీవో ఎన్. వీరేశం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 20 పాఠశాలలకు 60 లక్షల నిధులు పాఠశాలలోని సౌకర్యాల కొరకు మంజూరైనట్లు తెలిపారు.ఈ పనులలో త్రాగునీరు టాయిలెట్స్ కరెంటు రిపేర్ తరగతి గదుల మైనర్ రిపేర్ మొదలగు పనులు ఉన్నట్లు తెలిపారు. ఈ పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని మే 30 వరకు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సంతోష్ ఏపిఎం దేవానంద్ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,తదితరులు పాల్గొన్నారు.



# స్వామిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్

**మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం శ్రీశిసనగండ్ల ఆలయం సీతారాముల స్వామి, తెలంగాణ రాష్ట్ర ప్రఖ్యాతిగాంచిన దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లుగా తెలంగాణ రాష్ట్ర భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ చౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలి పారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలు వతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్




నాయకులు కేతావత్ తులసి రామ్ నాయక్, రంగారెడ్డి జిల్లా జనసేన వైస్ ప్రెసిడెంట్ రాములు చౌహాన్, టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం సీనియర్ నాయకులు టీలాల్ నాయక్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టైగర్ పాండు నాయక్, రంగా రెడ్డి జిల్లా క డ్తాల్ మండలం మైసిగండి టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ లాడ్యా గోపాల్ నాయక్, ప్రధానార్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయ భూములపై ప్రభుత్వం కొరడా



**అల్వాల్, ఏప్రిల్22 (నినాదం న్యూస్):** శ్రీ రాధాక్రిష్ణ బాలాజీ దేవాలయం ,మచబొల్లారం గౌరవ హై కోర్ట్, తెలంగాణ, హైద్రాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారముగా శేఖర్, సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, రంగారెడ్డి జిల్లా, డి. మధుబాబు, పరిశీలకులు, పశ్చిమ విభాగం, రంగారెడ్డి జిల్లా వార్ల సమక్షం లో సర్వే నెం.91 నందు ఎ%శ్రీ% 1-10 గు%శ్రీ% ల ఆలయమునకు చెందిన భూమిలో దేవస్థానం పేరు పై బోర్డు పాతడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం. వీరేశం, ఆల్వాల్ జే ఏ సి నాయకులు సురేందర్ రెడ్డి, స్థానిక భక్తులు బి. వి. రామచందర్ రావు, దేవాదాయ శాఖ డిపుటేషన్ సిబ్బంది చంద్రమోహన్, నరేందర్, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, అంజయ్య, క్రిష్ణ జోషి, క్రిష్ణ తేజ, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్తు మరమ్మత్తులు చేసి పంటలను కాపాడాలన్న రైతులు...

**చొప్పదండి ఏప్రిల్ 22(నినాదం న్యూస్)** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామములోని చెనగకుంట వైపు గల వ్యవసాయ విద్యుత్ పోల్ విరిగి గత ఐదు రోజుల నుండి సిబ్బంది సరఫరా నిలిపివేయడంతో పంటలు ఎండు తున్నాయి,పశువులకు త్రాగునీటిని అందించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించి పంటలు కాపాడాలని రైతులు ఉన్నదికారులను కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నారు.



# రాజ్యాంగ పరిరక్షణకు సంఘటితం కావాలి

## టి పి జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య

**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ సంఘటితం కావాలని రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ చైతన్య ర్యాలీని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడిన మాటలను ఖండించారు. జేఏసీ ఉద్యమకారుల గూర్చి బిజెపి నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. మోడీ ఏ పని చేసిన ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటారని అన్నారు. అంబేద్కర్ పుట్టిన స్థలాన్ని, చనిపోయిన స్థలాన్ని మోడీ అభివృద్ధి చేశారని, చౌకబారు మాటలు మాట్లాడిన స్థానిక బిజెపి నాయకులు ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలుసా అని ప్రశ్నించారు. అంబేద్కర్ జ్ఞానాన్ని గూర్చి అతను రాసిన రాజ్యాంగం గొప్పతనాన్ని గూర్చి ఐక్యరాజ్యసమితి మహనీయుని పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా విశ్వవిజ్ఞాన దినంగా జరుపుకోవాలని నిర్ణయం చేస్తే, అది మోడీ చేశాడని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాచరిక పాలన అంతమై అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ప్రజాస్వామిక పార్లమెంటరీ వ్యవస్థల కు, నూతనంగా నిర్మించిన పార్లమెంట్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టమని డిమాండ్ చేస్తే ఆ మాట ను బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. రామాలయం ప్రారంభోత్సవానికి ప్రస్తుతం ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను పిలవకుండా ఆదివాసి మహిళ ను అవమానించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా నేడు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ లో నిర్వహించబోయే రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖమ్మంలో కమల వికాసం ఖాయం..!

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆశాభావం..!!



**పాలేరు ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం బిజెపి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బిజెపి ప్రతి కార్యకర్త బూతు స్థాయి నుండి శ్రమించాలని సూచించారు. బిజెపి అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా స్వీకరించి లక్ష్యాన్ని సాధించాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం 10 సంవత్సరాలు కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ అభిమానాల ను చూరగున్నదని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి మధ్య జిల్లాలో పోటీ ప్రధానంగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బోర్డు తిప్పిన పార్టీ అని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి తనయుడు వినీత్ రావు కనగాల వెంకట్రామయ్య అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ షపురుద్దీన్ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిహనుమంతరావు జ్ఞాన రత్నం మోహినుద్దీన్ మల్లేష్ ఉదయ్ నరేష్ వీరబాబు సామినేని మురళి పిట్టల సూరిబాబు గోపి కందన బోయిన రమణ బాజా రామకృష్ణ మన్నే రాధాకృష్ణ బోయినపల్లి ఉపేందర్ నున్న వెంకయ్య మీగడ గోపి తో పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉచిత ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి..!



**పాలేరు ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** వేసవికాలంలో విద్యార్థుల సౌలభ్యం కొరకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నేలకొండపల్లిలో ఏర్పాటు చేసినట్లు శత తారక వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. వి కృష్ణ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం నేలకొండపల్లిలోని ఎవర్ గ్రీన్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు విద్యార్థులకు. శత తారక ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోవిద్యా వైద్యం వ్యవసాయం రంగాలలో విస్తృతంగా సేవలు అందిస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి మనోజ్ కుమార్ పాఠశాల యాజమాన్యం ప్రగతి ట్యూటర్స్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు వేణారెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :**
రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణా రెడ్డి జన్మదిన వేడుకలను కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యం లో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేశారు. మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ నిబద్ధత తో సేవలందిస్తున్న నాయకుడు కొప్పుల వేనారెడ్డి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే కాకుంట అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడని గుర్తు చేశారు . పదేళ్లు పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకున్న నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. భవిష్యత్తు రాజకీయాలలో ఎన్నో పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్ ,పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, మాద నవీన్, రాంబాబు ,వాసు, నరసయ్య యాదవ్ ,ఆలేటి మాణిక్యం, ఇతరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించడమే లక్ష్యం



**నూతనకల్ ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని నాగార్జున నిట్స్ ఒలంపియాడ్ పాఠశాలలో కిండర్ స్టూడెంట్స్ కి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్,గోల్డ్ మెడల్స్ వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల లో చదువు యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వారి ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మార గాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, రామన్న, రమేష్,యశ్వంత్, వీరన్న,మతిన్, రాజేశ్వరి, రాజే శ్వరి,మౌనిక, నవ్య,సునీత, యాస్మిన్,విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు నామినేషన్




**చొప్పదండి ఏప్రిల్ 22(నినాదం న్యూస్) :**
కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వొడితల ప్రణవ్, పురుమల్ల శ్రీనివాస్ కలిసి నామినేషన్ దాఖలు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు .

# సివిల్స్ ర్యాంకర్‌ను సన్మానించిన దళిత నాయకులు



**భీమదేవరపల్లి ఏప్రిల్22 (నినాదం న్యూస్):**
జనగామ జిల్లా రఘునాథ్ పల్లి చెందిన కోయ్యడ ప్రణయ్ కుమార్ గత సంవత్సరములో అఖిల భారతియ సర్వీస్ లో ఐ.అర్.ఎస్ విభాగములో సెలెక్ట్ అయి ఢిల్లీ లో ఐ.అర్.ఎస్ ఆఫీసర్ గా భాధ్యతలు నిర్వర్తిస్తు ఐ.ఏ.ఎస్ కావాలన్న పట్టుదలతో 554 ర్యాంకు సాధించారు.అఖిల భారతీయ సర్వీస్ లో ప్రణయ్ కుమార్ దేశ వ్యాప్తంగా ఈ ర్యాంక్ సాధించడం హర్షించదగ్గ విషయం అని తెలుపుతూ దళిత, బహుజన నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమములో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,ఎమ్.అర్.పి.ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి మాట్ల వెంకటస్వామి,పొన్నాల వినోద్ కుమార్,వేముల జగదీష్, గిరిమల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మూల రాముకు ఎక్సలెన్స్ అవార్డు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**




బ్రెయిన్ వో విజన్ సొల్యూషన్స్ అనే సంస్థ విద్యారంగంలో విశేష సేవలు అందించిన వారికి ప్రతి ఏడాది అవార్డులను అందజేస్తుంది. అందులో భాగంగా సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉమెన్స్ కాలేజీ లో అధ్యాపకులుగా పనిచేస్తున్న మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ను అందుకున్నారు. ఆదివారం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఆవరణలో డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ గణేష్ నాగ్ ఈ అవార్డును అందించారు. అవార్డు అందుకున్న మూల రాము ను సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యాజమాన్యం అభినందించారు.

# పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ ఎస్ వెంకట్రావు




**కోదాడ,ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. సోమవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో లోక్సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు పోలీసు సిబ్బందితో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు పోలింగ్ జరిగే ముందు రోజున వారికి కేటాయించిన రూట్ ప్రకారం సెక్టార్ పరిధిలోనె ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలలో సెక్టోరల్ అధికార పాత్ర కీలకమని సెక్యులర్ అధికారులు అన్ని అంశాలలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిఓ ఏపీఓల విధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలను వారు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, టాయిలెట్స్, ఫ్యాన్స్, మొదలగు సదుపాయాలు ఉండేటట్లుగా చూడాలన్నారు. సెక్టోరల్ అధికారులు విడుదల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియమాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు విలేజ్ పోలీసు వాలంటీర్స్ ను ఈసీఐ సింబల్ తో జాకెట్స్ వేసుకొని ఉంటారని ఎన్నికలలో పాల్గొనే ఓటర్లకు అన్ని సౌకర్యాలను అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల నంబర్లను రిజిస్టర్ లో రాయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ... పోలింగ్ రోజున విధులలో ఉన్న సిబ్బంది పోలింగ్ పూర్తయ్యేంత వరకు ఉండి వెళ్లాలన్నారు. పోలింగ్ ముందు రోజున పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన రూట్లోనే రెస్టు రూములు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి సూచించారు. ఈవీఎంల రీప్లేస్మెంట్ టీమ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ ఎస్ టి టీమ్స్ జాగ్రత్తగా ఉండాలని, అబ్జర్వర్స్ ఆకస్మికంగా పరిశీలనకు వస్తారని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఎస్పి పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ ,జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మా నాయక్, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఎస్ఎంఎల్టి రమేష్, సెక్టోరల్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా మంజూరైన ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప జడ్పిహెచ్ఎస్, కాల్వపల్లి తండా, అయిలాపురం, గోగువారిగూడెం, కుంటకిందితండా మండల పరిషత్ ప్రాథామికొన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద త్రాగునీటి వసతి కల్పించే, పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడిన చోట ప్లాస్టరింగ్ చేయటం, తరగతి గదుల్లో లోపల ప్లాస్టరింగ్, కృంగిన ఫ్లోరింగ్ ను కాంక్రీట్ వేసి సమానం చేయటం, మేజర్, మైనర్ మరమ్మతులు, తరగతి గదులలో కరెంటు సదుపాయం కల్పించడం, బాలికలకు నూతన టాయిలెట్స్ నిర్మించుట. పాత, పని చేయని టాయిలెట్స్ పునరుద్ధరించుట మొదలగు పనులు వేగవంతంగా చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలలో మంజూరు చేయబడ్డ పనులు వేగవంతంగా పాఠశాలలు పునః ప్రారంభం లోపల పూర్తి చేయాలని కోరారు.

## ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కె. కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచార రథాలను సోమవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయం నుండి నల్గొండ నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయ కర్త, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, అడవిదేవుల పల్లి ఎంపిపి బాలాజీనాయక్, జిల్లా కొ ఆప్షన్ సభ్యులు మోహిన్ అలీ, జిల్లా రైతు సంఘం మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏం.డి షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బచ్చు సాయన్న, సైదా నాయక్, చీన్యా నాయక్, కొండల్, రాజ్ కుమార్, బిక్షం పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

**కోదాడ,ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బాధలు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం... బాలాజీ నగర్ కు చెందిన కుమ్మరికుంట్ల రాము హోటల్ బిజినెస్ నడుపుతూ జీవనం కొనసాగిస్తుండేవారు గత కొన్ని రోజులుగా కడుపునొప్పి ,డయాబెటిస్ జబ్బులతో బాధపడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో గుర్తుతెలియని మాత్రలు వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలిపారు మృతడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

## అత్యధిక మెజారిటీతో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌ని గెలిపించాలి

### -మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**నల్గొండ బ్యూరో ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో దేశవ్యాప్తంగా అత్యధిక మెజార్టీతో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం రాత్రి నాగార్జునసాగర్ నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రచార ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా బంధువు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి 40 సంవత్సరాలుగా రాజకీయంగా రాష్ట్రానికి, నల్గొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన వారసులుగా కుందూరు రఘువీర్ రెడ్డి అభ్యర్థిగా బరిలో నిలిచారని పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ స్థానంలో మనం గెలిపించే మెజారిటీతో డిల్లి అధిష్టానం మన నల్గొండ వైపు చూసేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని కోరారు. ప్రచార కార్యక్రమం లో మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి. నాగార్జునసాగర్ దేవరకొండ మిర్యాలగూడ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నమ్మకాన్ని చేకూర్చేలా బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ

### -జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, వీణవంక ఎస్సై తిరుపతి



**జమ్మికుంట, ఏప్రిల్22 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వీణవంక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో నిర్వహించారు....ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సి ఐ కిషోర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల భాగంగా ప్రజల్లో ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసన్ని కల్గించే దిశగా పోలిస్, బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలపారు.ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛ గా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు...అనంతరం వీణవంక ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను అతి సమస్యాత్మకంగా ఉన్న వాటిని గుర్తించినందున ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.. .ప్రజలందరూ స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు....ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి,పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లోక సభ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకులది కీలక బాధ్యత



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** లోక సభ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలది కీలక బాధ్యత అని జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ,జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ ఆడిటోరియం హాలులో సూక్ష్మ పరిశీలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా 374 మంది సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన పర్యవేక్షణలో కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం సూక్ష్మ పరిశీలకులు ఎన్నికలలో పాటించవల సిన నియమ నిబంధనలను ఆయన తెలిపారు. ముఖ్యంగా సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల పరిశీలకుల స్థానంలో పనిచేయవలసి ఉంటుందని, ఎన్నికల పోలింగ్ పూర్తి అయ్యేవరకు పరిశీలకులు పూర్తి అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించింది లేనిది పరిశీలించాలని, మాక్ పోలింగ్, రహస్య ఓటింగ్ విధానంలో పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నది లేనిది పరిశీలించాలని తెలిపారు. అంతేకాక కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్ పార్టీ పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నది లేనిది గమనించాలని, పోలింగ్ రోజున ఎన్నికల పరిశీలకులకు చెక్ లిస్ట్ లో అన్ని వివరాలు రిపోర్ట్ చేయాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ జెడి తో పాటు, ఎల్డీఎం శ్రామిక్ హాజరుకాగా, మాస్టర్ ట్రైనర్ బాలు సూక్ష్మ పరిశీలకు శిక్షణను ఇచ్చారు. తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

### నల్గొండ జిల్లాలో రికార్డు స్థాయిలో

# యాసంగి దాన్యాన్ని కొనుగోళ్లు చేయటమే

**-రూ.213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల**

**-జిల్లా అధికారులను అభినందించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్**

**- కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్**



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** నల్గొండ జిల్లాలో రికార్డు స్థాయిలో యాసంగి దాన్యాన్ని కొనుగోలు చేయటమే కాకుండా 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను అభినందించారు.2023-24 యాసంగి ధాన్యం సేకరణ పై సోమవారం హైదరాబాద్ నుండి ఆయన అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.2022-23 యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం ఏప్రిల్ 20 నాటికి నల్గొండ జిల్లాలో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కేవలం 7 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశారని, ఈ సంవత్సరం యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకూ రెండు లక్షల 4000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజులలో సైతం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, సీజన్ చివరి వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. నల్గొండ జిల్లాలో 2023 -24 యాసంగి ధాన్యం కొనుగోలు పై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు వివరిస్తూ ఆదివారం కురిసిన వర్షానికి నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవలేదని, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణ మేరకు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయినన్ని టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయటం వల్ల వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోగలిగామని తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో ఏ రోజు కొన్న దాన్యాన్ని ఆరోజే మిల్లులకు తరలిస్తున్నామని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 500 లారీలను ఏర్పాటు చేసి ఎప్పటి ధాన్యం అప్పుడే మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఏపీఎంలు, మానిటరింగ్ అధికారులతో పాటు, తహసిల్దారులు ధాన్యం కొనుగోళ్లను పర్యవేస్తున్నారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ఎలాంటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేస్తున్నారని, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసరఫరాల అధికారి ,కో-ఆపరేటివ్ అధికారి, డిఆర్డిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలు పై ప్రతిరోజు జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఇచ్చే సూచనలు, ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అన్లోడింగ్ సమస్య లేదని, ఎప్పటి దాన్యాన్ని అప్పుడే మిల్లర్లు అన్లోడ్ చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైస్ మిల్లర్లతో డిప్యూటీ తహసిల్దారులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,డిఆర్డిఓ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**జయశంకర్ భూపాలపల్లి, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్య లకు సంబంధించిన 36 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అరుణమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**-బిజెపి జిల్లా నాయకులు ఐదిండ్ల శ్రీనివాస్**




**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**దేశం అభివృద్ధి చెందాలంటే మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని, ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కి ఇదిండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో బిజెపి అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అమిస్తాపూర్ లోని ప్రతి వార్డులో ఆయన ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిచి గెలిస్తే దేశం మరిన్ని రంగల్లో అభివృద్ధి చెంది ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజగోపాల్ రెడ్డి ఫారుక్, శంకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోనికి భారీ చేరికలు

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు, మహిళలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హనుమకొండ 56వ డివిజన్ గోపాలపురం అధ్యక్షుడు కొంకా హరిబాబు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లకొండ సరోజన,బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గొర్రె సతీష్ , యూత్ నాయకులు చుంచు శ్రవణ్, ఇమ్మడి రాజీవ్, దేవునూరి కిశోర్, 100 మంది యువకులు, మహిళలకు అందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని, పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పాత కొత్త అనే విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారితో గెలిపించి వరంగల్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, 56 వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, చింత రమేశ్ గౌడ్,కసాగోని జనార్ధన్ గౌడ్,రుద్రోజు మనింద్రణాత్, జనుప సారంగపాణి, భూక్యా శంకర్ నాయక్ , భూక్యా విజయ్ కుమార్, బీరం రవీందర్ రెడ్డి, పులిచేరు రవీందర్, పల్లకొండ విజయ్ సూర్య, మహిళా నాయకులు అన్నా విజయ, శనిగిరపు అనిత, గొడిశాల సంధ్యా,గూగులోతు స్వరూప, స్రవంతి, స్వప్న, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NewsNinadam
newsninadam
ninandamtelugu
నినాదం

# ప్రతి క్షణం ప్రజల కోసమే పని చేసిన

**-కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం తపించిన**
**-గత ఐదేళ్లలో నేనేం చేశానో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చేసిందేమిటో బేరీజు వేయండి**
**-మోదీ సర్కార్ కు, కాంగ్రెస్ కు ఉన్న తేడాను విశ్లేషించండి**
**-కెప్టెన్ లేకుండా ఎన్నికల్లోకి వెళుతున్న దుస్థితి కాంగ్రెస్ ది**
**-దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలివి ఆలోచించి తీర్పు ఇవ్వండి**
**-బార్ అసోసియేషన్ సభ్యులను కోరిన బండి సంజయ్**
**-సంజయ్ ను సన్మానించిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు**




**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్ )**

నేనేనాడు నా ఎంపీ పదవీ కాలాన్ని ఆస్తులు సంపాదించడానికి వాడుకోలేదు. ప్రతి క్షణం ప్రజల కోసం పోరాడేందుకే సమయాన్ని వెచ్చించిన. ప్రతి నిమిషం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేసిన. మీరంతా మేధావులు గత ఐదేళ్లలో నేను ఏం చేశానో కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏం చేశారో, ఇక్కడున్న మంత్రి గత ఐదేళ్లలో ఏం చేశారో మీరే బేరీజు వేసి ప్రజలకు వివరించాలని కోరుతున్నా. అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ న్యాయవాదులను కోరారు. ఈరోజు హుస్నాబాద్ విచ్చేసిన బండి సంజయ్ కుమార్ స్థానిక బార్ అసోసియేషన్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను శాలువాతో సన్మానించిన న్యాయవాదులు... వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ ఎన్నికలైన తరువాత ఆయా సమస్యలను పరిష్కరించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ ఎన్నికయ్యాక తాను చేసిన అభివ్రుద్ధి, తెచ్చిన నిధులతోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలను వివరించారు. ఎంపీగా గత ఐదేళ్లలో నేను రూ.12 వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. ఇందులో జాతీయ రహదారుల నిర్మాణానికే రూ.5వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన. గ్రామాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు వందల కోట్లు తీసుకొచ్చిన. అయినా కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు.అని పేర్కొన్నారు. మీరు నన్ను ఎంపీగా గెలిపించాక ప్రజల పక్షాన రాష్ట్రమంతా తిరిగి ఏ విధంగా పోరాడానో మీకు తెలుసు. రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులుసహా అన్ని వర్గాల పక్షాల కొట్లాడిన. లాఠీదెబ్బలు తిన్న. వందకుపైగా కేసులు ఎదుర్కొన్నా చివరకు జైలుకు పంపినా భయపడకుండా కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడిన చరిత్ర నాది నేనేనాడు నా ఎంపీ పదవీ కాలాన్ని ఆస్తులు సంపాదించడానికి యత్నించలేదు.. ప్రతి క్షణం ప్రజల కోసం పోరాడేందుకే సమయాన్ని వెచ్చించిన. ప్రతి నిమిషం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివ్రుద్ధి కోసమే పనిచేసిన. మీరంతా మేధావులు గత ఐదేళ్లలో నేను ఏం చేశానో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏం చేశారో బేరీజు వేసి ప్రజలకు వివరించాలని కోరుతున్నా అని తెలిపారు. కాంగ్రెస్ కూటమి పక్షాన కెప్టెన్ ఎవరు ఆ కూటమి పక్షాన ప్రధాని అభ్యర్థి ఎవరో తేల్చలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉంది.కాబట్టి అన్నీ ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నా"అని పేర్కొన్నారు.

# పొట్లపల్లిలో కాలిపోయిన తాటి చెట్లను పరిశీలించిన బండి సంజయ్

**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్ ):** ఈ రోజు సాయంత్రం హుస్నాబాద్ నియోజకవర్గంలోని పొట్లపల్లి సమీపంలో కాలిపోయిన తాటి చెట్లను పరిశీలించారు. అక్కడున్న గీత కార్మికులు, స్థానికులను కలిసి తాటి చెట్ల దగ్ధానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన గౌడన్నలను పరామర్శించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ గౌడన్నలు ప్రమాదవశాత్తు చనిపోతే పైసలివ్వడం కాదు బతికున్నప్పుడు కూడా ఆదుకోవాలి. ఉపాధి కల్పించాలి. ప్రమాదవశాత్తు తాటి చెట్లు కాలిపోతే అన్ని విధాలా



ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని తెలిపారు. మద్యం షాపులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం తాటి చెట్ల దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టి గీత కార్మికుల పొట్ట కొడుతోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటింది. ఒక్కటంటే ఒక్క గ్రామంలోనైనా భూమిని కేటాయించారా ఈత మొక్కలు, బిందు సేద్యం, కాంపౌండ్ నిర్మాణాలపై 90 శాతం సబ్సిడీ ఇస్తానన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చారు.ఏమైంది అధికారంలోకి వచ్చినంక అటకెక్కిస్తరు. ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదు. అట్లాంటి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ది చెప్పండి అంటూ గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి బాక్సింగ్ ఎలైట్ యూత్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్

**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 24 బుధవారం రోజున ఉదయం 09గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారిని ఈ నెల 26 నుండి 28రోజులలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం బాక్సింగ్ హాల్ లో జరిగే రాష్ట్రస్థాయి యూత్ మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. 2006జనవరి నుంచి 2007డిసెంబర్ 31 లోపు జన్మించిన మెన్ అండ్ ఉమెన్ ఇందులో పాల్గొనడానికి అర్హులు .వారి వెంట మున్సిపాలిటీ ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు ఎంట్రీ ఫీజు 200 తీసుకొని రాగలరని మరియు ఇతర సమాచారం కోసం ఈ నెంబర్ కు 9100668474 సంప్రదించి రాగలరని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్ తెలిపారు.

# ఇప్పటికే నష్టపోయాం

## బిఆర్ఎస్ పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం వినోద్ కుమార్



**మల్యాల,ఏప్రిల్ 22 (నినాదం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నష్టపోయిందని, మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆగం కావద్దని బిఆర్ఎస్ పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం వినోద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి మల్యాల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రజలను మోసగించిందని, అబద్ధాలు ఆడడంలో ఆరితేరిన రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతూ తన పబ్బం గడుపుకుంటున్నాడని ఆయన విమర్శించారు. రైతుకు రుణమాఫీ ఇస్తానని మోసగించిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు మిల్లర్లకు అమ్ముకునే దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను వంచించిన రేవంత్ ను నమ్మితే మరోసారి ప్రజలను మోసగించడానికి సిద్ధమవుతాడని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, బండి సంజయ్ కి ఓటు వేసి మరోసారి తప్పు చేయవద్దనిప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ, మరుగుదొడ్ల నిర్మాణాలకు వచ్చిన డబ్బులు కూడా తాను తెచ్చిన అని చెప్పుకుంటున్న సంజయ్ కుమార్ కు అభివృద్ధికి అంటే అర్థం తెలియదని అన్నారు. కరీంనగర్ ను అభివృద్ధి చేసింది తానేనని ఐదు సంవత్సరాల కాలంలో బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నుండి ఒక రూపాయి కూడా తీసుకురాలేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, స్థానిక జెడ్పిటిసి సభ్యులు రామ్ మోహన్ రావు, జనగం శ్రీనివాస్, సాగర్ రావు,ముత్యాల రామ్ లింగారెడ్డి, మేడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణసమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతునైత

**-కాంగ్రెస్ కు ఓటేసి గోసపడుతున్నారు**
**-బీజేపీకి ఓటేస్తే ప్రజలు ఆగమైపోతారు**
**-కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే డబుల్ ఇంజన్ లా పని చేస్తాం ఎమ్మెల్యే గంగుల కమలాకర్**
**-ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలి**
**-హాజరైన ఎమ్మెల్యే గంగుల బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్ ):** కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు. ఆలయాల అభివృద్ధికోసం ఐదు రూపాయలు తేలేదన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. చొప్పదండి నియోజకవర్గములోని మల్యాల మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటంటే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదంటూఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపుని చ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా,ఎమ్మెల్యేగా ఓడిపోతే ఎంపిగా పోటీ చేసేందుకు కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు.. బండి సంజయ్ 5 సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదు.నన్ను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తీసుకొస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గారడీ మాటలు మోసపూరిత హామీ లు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని..నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పై ప్రజలకు విసుగు వచ్చిందన్నారు.

**గంగుల కమలాకర్ కామెంట్స్**

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంత హక్కుల గురించి పార్లమెంట్ లో గళమెత్తి ప్రశ్నించే గొంతుక కావాలన్నారు. కరీంనగర్ ఎంపిగా వినోద్ కుమార్ స్మార్ట్ సిటీ ట్రిపుల్ ఐటి తీసుకువచ్చాడన్నారు. అయితె 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ఎంపీ గా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి .. డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకు వస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ది లో పరుగులు తీస్తుందన్నారు.కాంగ్రెస్ వచ్చింది నాలుగు నెలల్లోనే కరువు తెచ్చినదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు క్రరుకాల్చి వాత పెట్టాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీ సి రామ్మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు, రామలింగరెడ్డి, జిల్లా.జడ్పీ కో ఆప్షన్ సుబాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ల్యా ప్రవీన్ కుమార్, నర్సయ్య, సురేందర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.